నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 3 సంచిక: 253 ఆదివారం, 05 జనవరి, 2025 పేజీలు - 4 వెల : 3/-







## ఆ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది.


- కేసీఆర్ ప్రభుత్వంపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం
- రైతు సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.
- తమ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం పని చేస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.



### నాంపల్లి కోర్టుకు


## అల్లు అర్జున్

- సినీ నటుడు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరు
- ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు.
- బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు.
- ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్



## భూమి లేకపోయిన రైతు భరోసా

- రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు.
- వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నట్లు స్పష్టం చేశారు.
- ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.



హైదరాబాద్:
రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఎకరానికి ఏటా రూ. 12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తున్నట్లు చెప్పారు.

### విశాఖకు త్వరలోనే

## మెట్రో రైలు

- విశాఖలో నేవీ డే వేడుకలు
- చీఫ్ గెస్టుగా హాజరైన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏపీకి ఆర్థిక రాజధాని అని వ్యాఖ్యలు
- నేవీ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని కితాబు



విశాఖపట్నంలో నేడు నిర్వహించిన నేవీ డే వేడుకలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, విశాఖ నగరం ఏపీకి ఆర్థిక రాజధాని అని పేర్కొన్నారు. విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోందని వెల్లడించారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

- 6,432 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ వెల్లడి
- 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
- రోజువారీ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉండవని వెల్లడి
- ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీ వసూలు

## ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం

- ఆధారాలతో రావాలి
- ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తామని వెల్లడి
- మధ్యలో 2 నుంచి 3 గంటల వరకు బ్రేక్!
- ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది.
- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది.
- రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది.
- కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు.



హైదరాబాద్:
తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సంక్రాంతి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలను కేబినెట్ ఆమోదించింది. ములుగు గ్రామపంచాయతీని ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ కేబినెట్ ఆమోదించింది.



## కొత్త సంవత్సరంలో బాక్సాఫీస్ బద్దలైపోవాలి

- రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా గేమ్ చేంజర్
- సౌతిండియా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో భారీ చిత్రం
- ఈ నెల 10న రిలీజ్
- రాజమండ్రిలో ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్
- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## కంకర క్రషర్ కు అనుమతులు ఇవ్వద్దు




జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం నల్తూరు అధికారులకు శనివారం కృతజ్ఞతలు తెలిపారు. నల్తూరులో కంకర క్రషర్ పెట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు జరుగుతాయని లిఖిత పూర్వకంగా ఇచ్చిన జిన్నారం తహశీల్దార్ కి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కంకర క్రషర్ పెట్టడం వల్ల కలిగే నష్టాలను మాజీ సర్పంచ్ జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృతి



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: వీధి కుక్కల దాడిలో 12 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. గుమ్మడిదల మండల పరిధిలోని వీరిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం గొర్రె పిల్లని వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. 12 గొర్రె పిల్లలు మృతి చెందాయని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు వీధి కుక్కల బెడద తప్పించాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని ఆహ్వానించిన నేతలు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని గుమ్మడిదల నాయకులు కలిశారు. గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద నూతన విగ్రహ ఆవిష్కరణకు ట్రస్ట్ ఛైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ని ఆహ్వానించారు. అనంతరం జిల్లా ఎస్పీ రూపేష్కు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

**- ముఖ్యఅతిథిగా దేవేందర్ రాజు**

**- కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రెండు లక్షల యాభై వేల విరాళం**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు పట్టణ పరిధిలోని నందన్ రతన్ ప్రైడ్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవేందర్ రాజు హాజరై కమ్యూనిటీ హాల్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఆయనతో పాటు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ అభివృద్ధికి దేవేందర్ రాజు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, కాలనీ నాయకులు దేవేందర్ రాజు సేవలను ప్రశంసించారు. గతంలో కాలనీలోని కుటుంబాలకు సహకారం అందించేందుకు, సొంతంగా రెండు ప్లాట్లతో పాటు బిల్డర్ నుంచి మరో రెండు ప్లాట్లను గుడి, పార్క్ మరియు క్రీడా అవసరాల కోసం అందించారు. అలాగే, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రెండు లక్షల యాభై వేల(2,50,000/-) రూపాయల నిధులను సమకూర్చినట్లు దేవేందర్ రాజు తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో కాలనీవాసులకు అవసరమైతే అన్ని విధాలా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ సంక్షేమం కోసం అన్ని రంగాలలో సహకారం అందించాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాజుపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు: బెజ్జం సునీల్ కుమార్



ములుగు జిల్లా(05) వాస్తవ తెలంగాణ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తో దాతృత్వ హృదయంతో మంగపేట మండలం రాజుపేట జడ్పీహెచ్ స్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ గారి అధ్యక్షతన 240 విద్యార్థులకు ప్లేట్లను బహుకరణ అందించిన బెజ్జం సునీల్ కుమార్. వీరు స్కూల్ అసిస్టెంట్ హిందీ టీచర్ ఇదే పాఠశాల లో పని చేస్తున్న గడ్డం శ్రీనివాస్ మిత్రుల బృందం మరియు వారి ప్రోత్సాలంతో 25 వేల రూపాయల విలువ గల ప్లేట్ ల ను బహుమానం చేశారు. ఇందులో భాగంగా జనగామ జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ చేస్తున్న బెజ్జం సునీల్ కుమార్ అమ్మానాన్నలు బెజ్జం రాజమౌళి -వేదమణి జ్ఞాపకార్థం 240 ప్లేట్స్ పంపిణీ చేశారు. సునీల్ కుమార్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు బ్రతికి ఉన్నప్పుడు మాత్రమే కాదు వారు గతించిన తర్వాత కూడా గుర్తుకు చేసుకోవాలి. అంటే మనం ఉన్నంత లో కొంత సమాజానికి కొంత చేయూత అందించాలని మంచిఉద్దేశం తో ఈ కార్యక్రమం చేస్తున్నానన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయు బృందం వారికి కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలిపారు.అనంతరం పాఠశాల విద్యార్థులు అందరికి సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్లేట్లను 240 పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ ఎర్రం సుమతి, గడ్డం శ్రీనివాస్, మద్దెల నాగమణి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత, డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, కే పోషన్న, బరిగల రాజన్న, చీపురు రామారావు, కారం గణేష్, రసమల సురేందర్, టి ప్రమీల తదితరులు పాల్గొన్నారు

## ఊర్లో పెళ్లికి వచ్చిన కుక్కల హడావిడిలా ఉంది ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకుల వ్యవహారం

**- ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



ములుగు జిల్లా: వాస్తవ తెలంగాణ: జనవరి(05) ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే ములుగు జిల్లాలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయం ములుగు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు ఎన్నటికీ మర్చిపోని జ్ఞాపకాలు మా బి ఆర్ ఎస్ పార్టీ చేసింది. అని ప్రజలను ఉద్దేశించి మాట్లాడినారు. అందులో ఒకటి ములుగు జిల్లా ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏటూరునాగారంలో డయాలసిస్ సెంటర్ అలాగే ఏటూరునాగారం లో ఫైర్ స్టేషన్ ములుగు జిల్లా కేంద్రంలో అధునాతన కలెక్టరేట్ మన ములుగు జిల్లాలో మెడికల్ కళాశాల గిరిజన యూనివర్సిటీకి భూమి కేటాయింపు మల్లంపల్లి మండలం ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గత సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారు.. ములుగు మున్సిపాలిటీ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ ఇప్పుడున్నటువంటి ప్రస్తుతం మంత్రి ఇంకా ప్రతిపక్ష నాయకులు గానే వ్యవహరించడం చాలా దురదృష్టకరం... ఎందుకంటే ప్రస్తుత ప్రభుత్వం మొన్న విడుదల చేసినటువంటి మండల ఏర్పాట్లలో మల్లంపల్లి మండలాన్ని కావాలని ఆపి మళ్లీ నేనే తెచ్చాను...అనే విధంగా వెళ్లి అధికారుల దగ్గర చెప్పుకొని తెచ్చిన పరిస్థితి లాగే ఉంది. ములుగు బస్ డిపో కూడా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ములుగు జిల్లా నాయకులతో మాట్లాడి డిపో ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ వాళ్లకు ఉన్నటువంటి రవాణా మంత్రి దగ్గరికి వెళ్లి ఆమె తెచ్చినట్టుగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకోవడం హాస్యాస్పదం..ఇప్పటికి ఈ రోజు ఉన్నటువంటి దుస్థితి ఏంటంటే 2022 లోనే ములుగు పంచాయతీని మున్సిపాలిటీ చేస్తూ గెజిట్ ఇచ్చినదే బిఆర్ఎస్ ప్రభుత్వం.. కానీ విచిత్రం ఏంటంటే? మున్సిపాలిటీ కావలసిన ములుగు జిల్లాను పక్కన పెట్టి మొన్న ప్రకటించిన దానిలో లేకుండా చేసి ఈరోజు మున్సిపాలిటీ గెజిటివ్ విడుదల చేయడం మంత్రి నేనే చేశానని గొప్పలు చెప్పుకోవడం చాలా దురదృష్టకరం.. మంత్రిగారి పరిస్థితి ఇలా ఉంటే ఇక కింద ఉన్న కార్యకర్తల పరిస్థితి మరోలా ఉంది ఊర్లో పెళ్లికి వచ్చిన కుక్కల హడావిడిలా ఉంది. ఇవన్నీ ములుగు ప్రజలు గమనిస్తున్నారు మీ యొక్క సోషల్ మీడియా మెప్పుకోసం మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారు త్వరలోనే స్థానిక సంస్థల్లోనే కచ్చితంగా బుద్ధి చెప్తారు అని ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

## విరబూసిన బ్రహ్మ కమలాలు..



బ్రహ్మకమలం పుష్పం అంటే హిందువులకు అతి ప్రాధాన్యమైన పుష్పం. ఒక మొక్కను సంవత్సరం అంతా జాగ్రత్తగా పెంచితే ఏడాదికి కేవలం ఒక పువ్వు మాత్రమే పూస్తుంది. అలా పూసే ఒక్క బ్రహ్మకమలాన్నే అదృష్టపుష్పంగా భావిస్తారు. బ్రహ్మకమలం కోసి దేవుడు సన్నిధిలో ఉంచి తమ కోరికలు దేవుడికి చెప్పుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని హిందువుల విశ్వాసం. సంవత్సరానికి ఒక్కసారి ఒక్క పువ్వు మాత్రమే పూసే ఈ బ్రహ్మకమలం మొక్కను అత్యంత జాగ్రత్తగా పెంచుతూ ఆ మొక్కకు బ్రహ్మకమలం పుష్పం ఎప్పుడు పూస్తుందా అని నిత్యం ఎదురు చూస్తూనే ఉంటారు.హిమాలయాల్లో అధికంగా ఉండే ఈ బ్రహ్మ కమలం మొక్కలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఎక్కువ పెంచుతుంటారు. బ్రహ్మ కమలం ఉత్తరాఖండ్ రాష్ట్ర అధికారిక పుష్పంగా ఉంది. ఇటీవల కాలంలో ఈ మొక్కలను పలువురు హిందువులు తమ పెరట్లో వేసుకొని అతి సున్నితంగా పెంచుతున్నారు. ఆ మొక్కకు నిత్యం పూజలు సైతం చేస్తున్నారు. బ్రహ్మ కమలం అంటే సాక్షాత్తు బ్రహ్మ అంశతో జన్మించిన పుష్పంగా భావిస్తారు. బ్రహ్మ కమలం పుష్పించిందంటే ఆరోజు ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు ఉండవు. బ్రహ్మ కమలం వికసించిన రోజు మొక్కకు ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మ కమలాన్ని కోసి దేవాలయంలో స్వామివారి పాదాల వద్ద ఉంచి తమ కోరికలు చెప్పుకుంటారు. అలా హిందువులలో బ్రహ్మ కమలంకు ప్రత్యేక విశిష్టత ఉంది. అంతటి ప్రాధాన్యత గల బ్రహ్మకమలం ఇప్పుడు విజయనగరం జిల్లా బొబ్బిలిలోని వ్యాపారి కొత్తా రాజా ఇంట్లో వికసించింది.అయితే ఆ మొక్కకు ఒకటి, రెండు కాదు ఏకంగా 39 బ్రహ్మ కమలాలు ఒకేరోజు పోశాయి. ఎప్పటిలాగే తెల్లవారుజామున పెరట్లోకి వెళ్లే సరికి బ్రహ్మ కమలం మొక్కకు పూసిన 39 పుష్పాలు చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చి బ్రహ్మ కమలాలను ఆసక్తిగా తిలకించారు. కేవలం ఒక పువ్వు మాత్రమే పూసే బ్రహ్మకమలం తమ ఇంట్లో మాత్రం 39 పుష్పాలు పూసిందంటే అంతకన్నా అదృష్టం ఏముంటుందని మురిసిపోతున్నారు. దీంతో ప్రత్యేక పూజలు చేసి ఆ పుష్పాలను తొలగించి దేవాలయంలో స్వామివారి పాదాలు వద్ద ఉంచారు. ఒక పుష్పం పూస్తేనే ఎంతో మేలు జరుగుతుందని భావించే తమకు ఏకంగా 39 పుష్పాలు ఒకేరోజు పోశాయని, బ్రహ్మ తమ పట్ల అనుగ్రహించాడని, తమకు ఇక సిరులు కురుస్తాయని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు మొక్క యజమాని కొత్తా రాజా కుటుంబసభ్యులు.

# జగనే మారాలట..!



ఏపీలో వైసీపీ పూర్వవైభవం సాధించాలంటే ఏం చేయాలి? దీని కోసం పార్టీ అధినేత జగన్ చేయాల్సిందేంటి? వైసీపీ శ్రేణుల్లో ఇప్పుడు ఇదే అంశంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఏపీలో ఎన్నికల ఫలితాలు వైసీపీ శ్రేణులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేశాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారిపోయాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పటికే పార్టీకి బలంగా భావించిన పలువురు ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు ఒక్కొక్కరు వైసీపీని వీడారు. మరికొందరు వీడుతున్నారు. పోతూపోతూ జగన్ వైఖరే తాము పార్టీని వీడేందుకు కారణమంటూ నిందిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో పార్టీ భవిష్యత్ ఏంటని వైసీపీ వర్గాల్లో పెద్ద చర్చ నడుస్తోంది.ఎన్నికల్లో ఓటమితో ఢీలాపడ్డ వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపేందుకు జగన్ పెద్ద కసరత్తును ఇప్పటికే ప్రారంభించారు. పార్టీలో పెద్ద ఎత్తున ప్రక్షాళన చేపట్టారు. కేంద్ర కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కార్యాలయాల వరకు నాయకత్వం మార్పు చేపట్టారు. జిల్లా అధ్యక్షులు నుంచి నియోజకవర్గ ఇంఛార్జ్‌ల వరకు అవసరం అనుకున్న ప్రతి చోటా కొత్త వారిని నియమించారు. చివరకు పార్టీ అనుబంధ విభాగాలకు సైతం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియామకం చేపట్టారు.వైసిపి భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురించాయని భావిస్తున్న వేళ.. తాజాగా పార్టీ అధినేత జగన్ వైఖరిపై లోలోపల ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో జగన్ ఇంకా మారాలని సూచిస్తున్నారు. జగన్ మారితే తప్ప పార్టీ పరిస్థితి మారదని చెబుతున్నారు. రాష్ట్రంలో సొంత పార్టీ నేతలపై వరుస కేసులు, అరెస్టులతో పాటు పార్టీ నేతలపై వేధింపులు, దాడులపై కార్యాచరణ సిద్ధం చేయాల్సిన బాధ్యత పార్టీ అధినేత జగన్‌పై లేదా అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రకటనలు, సమావేశాలకు పరిమితం కాకుండా.. బాధితులకు అండగా నిలిచేలా ప్రత్యక్ష పర్యటనతో భరోసా ఇవ్వాలని సూచిస్తున్నారు. అలాగే పార్టీ తరపున పిలుపునిచ్చిన ఆందోళన కార్యక్రమాలకు స్వయంగా జగనే దూరంగా ఉంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల రైతులు, వ్యవసాయ సమస్యలు, విద్యుత్ ఛార్జీల భారానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు దగ్గరయ్యేలా వైసీపీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి.. ఆ పార్టీ నేతలందరూ కదిలి వచ్చారు. అయితే పార్టీ అధినేత జగన్ ఎక్కడా కనిపించలేదు. తాడేపల్లి లేదా బెంగుళూరు అన్నట్లు ఉంటే రాష్ట్ర ప్రజలకు పార్టీ పట్ల ఎలా నమ్మకం కలుగుతుందని జగన్‌ను సొంత పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏపిలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిచ్చి పార్టీ కార్యక్రమాల్లో అధినేత పాల్గొనకపోవడం సరికాదని పెదవి విరుస్తున్నారు. ఇలా అయితే ప్రజలోక్కి తప్పుడు సంకేతాలు వెళతాయని.. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో జగన్ స్వయంగా పాల్గొనాలని సూచిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాల్లో ఏదో ఒక జిల్లాలో ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తుచేస్తున్నారు.

బాధుడే బాదుడు అంటూ చంద్రబాబు చేసిన వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక నినాదం రాష్ట్ర ప్రజల్లో బలంగా గుర్తు ఉండిపోయిందని వైసీపీ శ్రేణులు గుర్తుచేస్తున్నారు. అయితే మరికొందరు వైసీపీ నేతలు మాత్రం పార్టీ అధినేత జగన్ పార్టీ పిలుపునిచ్చే అధికార కార్యక్రమాలకు జగన్ దూరంగా ఉండటాన్ని సమర్థిస్తున్నారు. ఎప్పుడు ప్రజల్లోకి రావాలన్న విషయంలో ఆయన క్లారిటీకి ఉందని చెబుతున్నారు. సంక్రాంతి తర్వాత జగన్ ప్రజల్లోకి వెళ్లి పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతారని ధీమా వ్యక్తంచేస్తున్నారు.

## ఆంధ్ర అబ్బాయి.. జపాన్ అమ్మాయి..




కర్నూలు లో జపనీస్ సందడి చేశారు. కర్నూలు కు చెందిన అబ్బాయి, జపాన్ దేశానికి చెందిన అమ్మాయి ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరి పెళ్లికి విచ్చేసిన జపాన్ యువతీ యువకులు కర్నూలు నగరంలో సందడి చేశారు. కర్నూలుకు చెందిన కీర్తి కుమార్ జపాన్ దేశంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తాను పనిచేస్తున్న కంపెనీ లోనే జపాన్ కి చెందిన రింకా పనిచేస్తుండంతో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. దీంతో ఇరువురు కుటుంబ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంటున్నట్టుగా వరుడు కీర్తి కుమార్ తెలిపారు.

## సామాన్య భక్తులకు దివ్య మంగళరూప దర్శనం

వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమల క్షేత్రం ఇల వైకుంఠంలా దర్శనం ఇవ్వబోతోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం నుంచి 10 రోజుల పాటు శ్రీవారి భక్తులకు దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 10వ తేదీ నుండి 19 వరకు సులభతరంగా వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయం చేస్తోంది. ఈ మేరకు వరుస సమీక్షలు నిర్వహిస్తోంది. ఈవో శ్యామల రావు తోపాటు అదనపు ఈవో, ఇద్దరు జేఈవోలు, సివిఎస్ఓలు వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పై సుదీర్ఘ సమీక్షలు నిర్వహిస్తున్నారు.తిరుపతి, తిరుమలలో ఎస్ఎస్‌డి టోకెన్ల జారీ, వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీవారి ఆలయంలో కైంకర్యాల నిర్వహణ, భక్తుల భద్రత, దర్శనం, వసతి, పార్కింగ్ సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నప్రసాదం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెట్టారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పార్కింగ్ ప్రాంతాలను కేటాయించడం ద్వారా ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా పోలీసులతో సమన్వయం చేస్తోంది. ఈ మేరకు సమగ్ర మాస్టర్ డాక్యుమెంట్ రూపొందించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను టీటీడీ రూపొందించింది.ఇక మైసూర్ దసరా ఉత్సవాలలో విద్యుత్ దీపాలంకరణలు అందించే మైసూర్ నిపుణులను ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో విద్యుత్ అలంకరణలు చేయనుంది. అదేవిధంగా ప్రత్యేకమైన పౌరాణిక పాత్రలతో కూడిన పూల అలంకరణలు ఏర్పాటు చేయబోతోంది టీటీడీ. ఇక వైకుంఠ ద్వార దర్శనం చేసుకునే భక్తులకు వీలుగా జారీ చేయనున్న సర్వదర్శనం టోకెన్ల కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. జనవరి 10 నుండి 19 వరకు 10 రోజుల పాటు వైకుంఠ ఏకాదశి దర్శనాల కోసం టోకెన్ల జారీకి ఏర్పాట్లు చేస్తున్న సౌకర్యాలలో అలసత్వం వహించరాదని అన్ని శాఖలకు దిశా నిర్దేశం చేస్తోంది. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రాల్లో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నం అయ్యింది. టీటీడీ ఇంజనీరింగ్, విజిలెన్స్, సాంకేతిక సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని టార్గెట్ గా పెట్టుకుంది. ఈసారి భక్తులకు ఫోటోతో కూడిన స్లిప్ లను జారీ చేయనున్న తరుణంలో ఆధార్ కార్డులను క్రోడీకరించే సమయంలో సాంకేతిక సమస్యలు రాకుండా ఐటీ విభాగాన్ని మరింత అప్రమత్తం చేసింది.

## మగ లెక్చరర్లు మాకొద్దు.. లేడీ లెక్చరర్లను నియమించండి



కర్నూలు జిల్లాలోని ఓ ప్రభుత్వ గురుకుల కళాశాలలో పనిచేసే లైబ్రేరియన్ కామపిశాచుగా మారాడు. విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు లైబ్రేరియన్‌కు దేహశుద్ధి చేశారు. సదరు లైబ్రేరియన్‌పై చర్యలు తీసుకోవాలంటూ జాతీయ రహదారిపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి ఏపీఆర్జేసీలో చోటు చేసుకుంది.బనవాసి దగ్గర ఉన్న ఏపీఆర్జేసీ గురుకుల కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న మద్దిలేటి ఇంటర్ చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీని పట్ల ఆ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్, మహిళా అధ్యాపకులకు ఫిర్యాదు చేసింది. ప్రిన్సిపల్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆ విద్యార్థిని తన తల్లిదండ్రులకు జరిగిన సంఘటన గురించి తెలిపింది. విద్యార్థి తల్లిదండ్రులు కళాశాలకు చేరుకొని తమ బిడ్డ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లైబ్రరీయన్‌కు దేహశుద్ధి చేశారు ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు లైబ్రేరియన్ పై ఫోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతంలో కూడా లైబ్రరీ మద్దిలేటి, మరికొందరు పురుష సిబ్బంది అక్కడ చదువుకున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వెలుగులోకి వస్తున్నాయి. అక్కడ రక్షణ లేదంటూ కొందరు విద్యార్థులను వారి తల్లిదండ్రులు తమ ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. మరో రెండు నెలల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఉండడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా పురుష లెక్చలర్లు విద్యార్థులను పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారని విద్యార్థినులు కంటతడి పెట్టారు. ఉన్నతాధికారుల స్పందించి మహిళల కళాశాలలో పురుష లెక్చరర్లను బదిలీ చేసి.. వారి స్థానంలో మహిళా లెక్చరర్లు మాత్రమే క్లాసులు జరిపేలా చర్యలు చేపట్టాలని విద్యార్థినులు ఆందోళన చేపట్టారు.కర్నూలు జిల్లా గురుకుల కాలేజీలో ముద్దు పెట్టాలని, హగ్ చేసుకోవాలని ఇంటర్ విద్యార్థినులను లైంగికంగా వేధించిన సంఘటన పట్ల ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఫోక్స్ చట్టం కింద లైబ్రేరియన్ మద్దిలేటి అరెస్టు కాగా.. మొత్తం సంఘటనకు బాధ్యుడిగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గుప్తాను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్

పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర గత ఏడాది డిసెంబరు 4వ తేదీన జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్‌పై గత నెల 30వ తేదీన వాదనలు పూర్తి కాగా శుక్రవారం ఈ పిటిషన్‌పై నాంపల్లిలోని రెండో మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు అదనపు న్యాయమూర్తి వినోద్ కుమార్ తీర్పును వెల్లడించారు. ఈ కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌పై ఉండగా తాజాగా నాంపల్లి కోర్టు షరతులతో కూడిన సాధారణ బెయిల్ ఇచ్చింది. హత్య, హత్యకు సూత్రధారిగా అల్లు అర్జున్‌పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు వర్తించవంటూ తాము చేసిన వాదనలతో న్యాయస్థానం ఏకీభవించి బెయిల్ మంజూరు చేసిందని బన్ని తరపు న్యాయవాదులు తెలిపారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాల ప్రకారం ఈ కేసులో అల్లు అర్జున్‌పై మోపిన బీఎన్ఎస్‌లోని 105వ సెక్షన్ వర్తించదంటూ తాము వినిపించిన వాదనలను కోర్టు విశ్వసించిందని లాయర్లు చెప్పారు. కాగా, పోలీసులు పూర్తి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు 2 నెలల పాటు అల్లు అర్జున్ ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చిక్కడపల్లి పోలీసుల ఎదుట విచారణకు హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయస్థానం అనుమతి లేకుండా దేశం విడిచి ఎక్కడికి వెళ్లరాదని తెలిపింది. రూ.50 వేల విలువ గల రెండు పూచీకత్తులు సమర్పించాలని షరతుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులను, ఘటనతో సంబంధమున్న సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌కు సూచించింది.

**సినీ నటుడు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. అల్లు అర్జున్ వెంట ఆయన మామ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్‌కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు.**

# కొత్త సంవత్సరంలో బాక్సాఫీస్ బద్దలైపోవాలి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజమండ్రిలో ఏర్పాటు చేసిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... "గేమ్ చేంజర్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు. ఈవెంట్‌ను వీక్షిస్తున్న ప్రతీ ఒక్కరికీ నమస్కారాలు. అలానే పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా నమస్కారాలు శంకర్ గారు చేసిన జెంటిల్మన్ సినిమాను చెన్నైలో చూశాను. ప్రేమికుడు సినిమాకు అమ్మమ్మతో వెళ్లాను. సామాజిక సందేశాన్ని అందిస్తూ శంకర్ గారు సినిమాలు తీస్తుంటారు. ఈ రోజు రాజమౌళి గారు, రామ్ చరణ్ గారు, ఎన్టీఆర్ గారు గ్లోబల్ స్థాయికి వెళ్లారు. దానికి కొంత మంది సౌత్ దర్శకులు కారణం. అందులో శంకర్ గారు ఒకరు. తమిళంలో శంకర్ గారు సినిమాలు తీసి తెలుగు వారిని మెప్పించారు. ఆయన తెలుగులో సినిమా చేస్తే బాగుంటుందని ఎప్పటి నుంచో అనుకున్నాను. ఇక దిల్ రాజు గారు నా తొలిప్రేమ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేశారు. నేను బాగా కష్టాల్లో ఉన్నప్పుడు వకీల్ సాబ్ సినిమా ఇచ్చారు దిల్ రాజు. ఆయన ఇచ్చిన డబ్బులే జనసేనకు ఇంధనంగా మారింది. రామ్ చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు వస్తుందని అనుకున్నాను. గోదారి తీర ప్రాంతాల్లో జీవించకపోయినా.. అద్భుతంగా నటించాడు. తండ్రి మెగాస్టార్ అయితే కొడుకు గ్లోబల్ స్టార్ అవుతాడు. సంకల్ప బలం, పట్టుదల, కార్యదక్షత ఉంటే.. అందరూ మెగాస్టార్ చిరంజీవిలా ఎదగొచ్చు. ఆయన అంతలా ఎదగబట్టే నేను ఈ రోజు ఇలా ఈ స్థాయిలో ఉన్నాను. మా అన్నయ్య చిరంజీవి షూటింగ్‌లు చేసి ఇంటికి అలిసిపోయి వచ్చేవారు. ఆ టైంలో ఖాళీగా ఉండే నేను.. ఆయన షూస్, సాక్సులు తీసి కాళ్లు తుడిచేవాడిని. ఈ హీరో సినిమా పోవాలని మా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. సర్వేజనా సుఖినోభవంతు అని మా తండ్రి గారు మాకు నేర్పించారు. అందరూ బాగుండాలని మేం కోరుకుంటాం. రామ్ చరణ్ హార్స్ రైడింగ్ చూస్తే నాకు అసూయగా అనిపిస్తుంది. నాకు హార్స్ రైడింగ్ రాదు. కానీ గబ్బర్ సింగ్ టైంలో హార్స్ రైడింగ్ పెట్టారు. నాకు హార్స్ రైడింగ్ రాదు అని గుర్రం దగ్గరకు వెళ్లి చెప్పా. దానికి క్యారెట్ పెట్టాను. అది నన్ను సురక్షితంగా తీసుకెళ్లింది. కానీ రామ్ చరణ్ మాత్రం హార్స్ రైడింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. ఈ గేమ్ చేంజర్ ట్రైలర్ చూశాను. నాకు చాలా నచ్చింది. సామాజిక సందేశం ఇచ్చేలా ఉందనిపిస్తోంది. ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరూ క్షేమంగా తిరిగి వెళ్లాలి. మీకు ఏమైనా అయితే నా గుండెకు గాయమైనట్టుగా ఉంటుంది. సినిమాను సినిమాలా చూడండి. టికెట్ రేట్లు డిమాండ్ అండ్ సప్లై మీద ఆధారపడి ఉంటుంది. తెలుగు సినిమా స్థాయి పెరిగింది. ప్రతీ టికెట్ మీద జీఎస్టీ ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. సినిమా రంగానికి రాజకీయ రంగు పులమడం నాక్కూడా ఇష్టం ఉండదు. అన్ని ఇండస్ట్రీల వ్యక్తులు కలిసి సినిమాల్ని చేస్తున్నారు. హాలీవుడ్‌ని అనుకరించడం కాకుండా మన మూలాల్ని పైకి తెచ్చేలా కథల్ని తీసుకురావాలి. స్వర్గీయ ఎన్టీరామారావు ఎప్పుడూ కూడా ఎవ్వరి మీద వివక్షను చూపించలేదు. చంద్రబాబు గారు సైతం ఎప్పుడూ తెలుగు చిత్ర సీమ అభివృద్ధికి దోహద పడుతూనే ఉన్నారు. శంకర్ గారు తీసిన ఒకే ఒక్కడు, శివాజీ వంటివి చూస్తుంటే ఓ తృప్తి కలుగుతుంది. సినిమాలో మంచి చెడులూ ఉంటాయి. ఏది తీసుకోవాలనేది ప్రేక్షకుల చేతుల్లో ఉంటుంది. వినోదంతో పాటు ఆలోచింపజేసే చిత్రాలు కూడా రావాలని కోరుకుంటున్నాను. విలువల్ని నేర్పించే చిత్రాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ తరుపున గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారికి, శంకర్ గారికి, దిల్ రాజు, శిరీష్ గార్లకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు. ఎస్ జే సూర్య గారు చాలా మంచి దర్శకులు. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నారు. నటుడు కావాలనే కోరిక ఉందని ఎప్పుడూ చెబుతూనే ఉంటారు. నటుడిగా ఆయన అందరినీ ఆకట్టుకుంటున్నారు. గేమ్ చేంజర్ టీంకు ఆల్ ది బెస్ట్. కొత్త సంవత్సరంలో బాక్సాఫీస్ బద్దలైపోవాలి" అంటూ పవన్ ఆకాంక్షను వ్యక్తం చేశారు.


# ప్రతి సోమవారం ఫిర్యాదులు స్వీకరిస్తాం

అక్రమ నిర్మాణాలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం హైదరాబాద్ నగర ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయం ఉన్న బుద్ధ భవన్‌లో ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, ఆ తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అయితే ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని సూచించారు. ఈ విషయంలో అనుమానాలు ఉంటే హైడ్రా కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. 040-29565758, 040-29560596 నెంబర్లకు ఫోన్ చేసి కూడా అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మరోవైపు, మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ఇక్కడ వంద అడుగుల రోడ్డును అనుకొని 5 అంతస్తుల బిల్డింగ్ అక్రమంగా నిర్మిస్తున్నట్లు హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

అక్కడకు వెళ్లి పరిశీలించాక అక్రమ కట్టడమని తేలిందని వివరించారు. ఇది అక్రమ కట్టడమని హైకోర్టు కూడా నిర్ధారించిందని, కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ భవనాన్ని నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు పరిశీలించాక చర్యలు తీసుకుంటామన్నారు.

## ఈ నెల 8న విశాఖకు రానున్న ప్రధాని మోదీ


- ఏపీలో ప్రధాని మోదీ పర్యటన
- విశాఖలో ఏయూ ఇంజినీరింగ్ కాలేజి మైదానంలో సభకు హాజరు
- వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధాని



ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి రానున్నారు. ఈ నెల 8న మోదీ విశాఖలో పర్యటించనున్నారు. జనవరి 8 సాయంత్రం 4.15 గంటలకు ఆయన విశాఖ చేరుకుంటారు. సిరిపురం నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి మైదానం వరకు నిర్వహించే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం, ఏయూ ఇంజినీరింగ్ కాలేజి గ్రౌండ్ లో నిర్వహించే భారీ సభలో పాల్గొంటారు. ఈ సభ గంట పాటు జరగనుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం, అదే రోజు రాత్రి 7 గంటలకు విశాఖ నుంచి భువనేశ్వర్ బయల్దేరనున్నారు.

## తెలంగాణలో మరో కాలేజీలో అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్ కలకలం

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఘటన
- మొబైల్‌తో వీడియోలు రికార్డ్ చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు
- విచారణ జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




తెలంగాణలో మరో కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో వీడియో కలకలం చెలరేగింది. ఇప్పటికే హైదరాబాద్‌లోని కండ్లకోయ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో వీడియోల చిత్రీకరణ సంచలనం రేపింది. తాజాగా, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో కెమెరా కలకలం సృష్టించింది. ఈ కాలేజీలోని గర్ల్స్ టాయిలెట్‌లో మొబైల్ కెమెరాను పెట్టారు. తమ వాష్‌రూంలో మొబైల్‌తో వీడియోలు రికార్డ్ చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు నేడు కాలేజీ ఎదుట నిరసనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళనకు పలు విద్యార్థి సంఘాలు మద్దతు పలికాయి. విషయం తెలియడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని గుర్తించారు. వీడియో తీసిన వ్యక్తిని అదే కాలేజీలో చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థి సిద్దార్థగా గుర్తించారు.

బ్యాక్ లాగ్ రాసేందుకు వచ్చిన సమయంలో వాష్‌రూంలో మొబైల్ కెమెరా పెట్టినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి పోలీసులు వీడియోను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థుల స్టేట్‌మెంట్ రికార్డ్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.

## భూమి లేకపోయిన రైతు భరోసా

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. సంక్రాంత్రి నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. జూరాల నుంచి కృష్ణా జలాలను మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయలను పరిశీలించేందుకు టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకుంది. ఎక్కడ నీటి లభ్యత ఉంది..? ఎక్కడ నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది..? ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి..? ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేయనుంది. అలాగే మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ తాగునీటికి తరలించే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-2, ఫేజ్-3కి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో 15టీఎంసీలకు ప్రతిపాదించిన ఈ పథకాన్ని భవిష్యత్ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీలకు పెంచేందుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేసేందుకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కొత్తగూడెం టౌన్ (36 వార్డులు), పాల్వంచ టౌన్ (24 వార్డులు), సుజాతనగర్ (7 పంచాయతీ)లను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎం రేవంత్‌రెడ్డికు ప్రతిపాదన చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పాతికేళ్లుగా ఎన్నికలు జరగని పాల్వంచ మున్సిపాలిటికి ఎన్నికల నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది.

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట రూ. 22 వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇవాళ(శనివారం) నందిగామ మండలం చేగూరులో మహిళలకు రూ.23 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. వేల ఎకరాలు ఉన్న ఆసామికి కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం అసలైన రైతులకు మాత్రమే రైతు బంధు ఇస్తుందని స్పష్టం చేశారు. మహిళలకు సంవత్సరానికి ఒక్క చీర ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఉద్ఘాటించారు. మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. నిజామాబాద్: నిజాంషుగర్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా లే ఆఫ్ చేసిందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. చెరుకు రైతులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఫ్యాక్టరీ తెరిపించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. చెరుకు పండించేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై అనుమానాలు, అపోహలు వద్దని చెప్పారు. ఫ్యాక్టరీ నడవాలంటే 6 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు అవసరమని తెలిపారు. రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. అవసరమైతే మరో చోటకు ఫ్యాక్టరీని తరలిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

ఈ పండుగ రోజుల్లో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో మాత్రం 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపింది. రోజువారీ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉండవని స్పష్టం చేసింది.

## విశాఖకు త్వరలోనే మెట్రో రైలు




విశాఖపట్నం నగరం ప్రశాంతతకు మరోపేరు అని అభివర్ణించారు. విశాఖ నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఇక, విశాఖ సాగరతీరంలో భారత నావికాదళం నిర్వహించిన విన్యాసాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని పేర్కొన్నారు. నేవీ సిబ్బంది క్రమశిక్షణ చూస్తుంటే ముచ్చటేస్తోందని, గతంలో అనేక పర్యాయాలు తాను విశాఖ వచ్చానని, కానీ ఈసారి చాలా సంతోషంగా అనిపిస్తోందని తెలిపారు. గతంలో హుద్ హుద్ తుపాను విలయం సృష్టించిన సమయంలో, ఆపన్నులను ఆదుకునేందుకు నేవీ సహకారం మరువలేనిదన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794